చిరస్మరణీయుడు.. బాబూ జగ్జీవన్‌రామ్

కుల రహిత సమాజ స్థాపనకు, దళితులు, అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు బాబూ జగ్జీవన్‌రామ్ జయంతిని శుక్రవారం మేడ్చల్, ఉప్పల్, మల్కాజిగిరి నియోజకవర్గాల్లో ఘనంగా నిర్వహించారు. జగ్జీవన్‌రామ్ విగ్రహాలకు, చిత్ర పటాలకు పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మల్కాజిగిరి, ఉప్పల్ ఎమ్మెల్యేలు మర్రి రాజశేఖర్‌రెడ్డి, బండారి లక్ష్మారెడ్డి పలు ప్రాంతాల్లో జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమాల్లో మేయర్లు, కార్పొరేషన్, మున్సిపల్ చైర్మన్లు, కమిషనర్లు, కార్పొరేటర్లు, వివిధ పార్టీలు, సంఘాల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

- మేడ్చల్, ఉప్పల్, మల్కాజిగిరి

అంతటా.. జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు

మీర్‌పేట్ హెచ్‌బీకాలనీ డివిజన్‌లోని బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ ప్రభుదాస్



చింతల్‌బస్తీలోని బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మల్కాజిగిరి మర్రి రాజశేఖర్‌రెడ్డి, కార్పొరేటర్లు, నాయకులు

నేరేడ్‌మెట్ చౌరస్తాలోని జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు

పీర్జాదిగూడ బీఆర్ఎస్ కార్యాలయంలో జగ్జీవన్‌రామ్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న మేయర్ జక్కా వెంకట్‌రెడ్డి, నాయకులు

చిలుకానగర్‌లో జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ గీతాప్రవీణ్ ముదిరాజ్

జవహర్‌నగర్ అంబేద్కర్ చౌరస్తాలో జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకల్లో పాల్గొన్న మహనీయుల కమిటీ నాయకులు



మల్కాజిగిరి బార్ అసోసియేషన్ కార్యాలయంలో జగ్జీవన్‌రామ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న అసోసియేషన్ అధ్యక్షుడు అమరేందర్‌రెడ్డి, న్యాయవాదులు



చర్లపల్లి డివిజన్ ఇందిరా గృహకల్ప కాలనీలో బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహాన్ని అవిష్కరిస్తున్న కార్పొరేటర్ బొంతు శ్రీదేవి, మాజీ కార్పొరేటర్ అంజయ్య, తదితరులు

మల్లాపూర్ డివిజన్ నెహ్రూనగర్ బ్లాక్ 1లో జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకల్లో పాల్గొన్న నాయకులు

ఘట్‌కేసర్ యంనంపేట్ రోడ్డులో జగ్జీవన్‌రాం విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ప్రజాప్రతినిధులు, దళిత ప్రతినిధులు, నాయకులు



శామీర్‌పేటలో బాబుజగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న జిల్లా అధికారి జీ.వినోద్‌కుమార్

రామంతాపూర్ రాజేంద్రనగర్‌లో నివాళులర్పిస్తున్న నాయకులు



కీసర మండలం చీర్యాల్ మల్లన్నగుడి వద్ద జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకల్లో పాల్గొన్న నాయకులు

జగ్జీవన్‌రామ్‌కు నివాళులర్పిస్తున్న మేడ్చల్ మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి

హబ్సిగూడలో నివాళులర్పిస్తున్న మున్సిపల్ మాజీ చైర్మన్ లక్ష్మీనారాయణ, కంచి మనోహర్, సుద్దాల నాని, కృష్ణ

ముస్లింలకు రంజాన్ మాసం పవిత్రమైనది..

● ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

రామంతాపూర్ టీవీ కాలనీలో ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

రామంతాపూర్, ఎప్రిల్ 5 : ముస్లిం సోదరులకు రంజాన్ మాసం ఎంతో పవిత్రమైనదని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం రామంతాపూర్ టీవీ కాలనీలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు ఎమ్మెల్యే హాజరై ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రంజాన్ మాసంలో ముస్లింలు భక్తిశ్రద్ధలతో ఉపవాసం చేస్తారన్నారు. కార్యక్రమంలో పలువురు ముస్లింలు, బీఆర్ఎస్ నాయకులు మాజీ కార్పొరేటర్ గంధం జ్యోత్స్నానాగేశ్వర్ రావు, సంధ్యారాణి, శంకర్,ముస్తాక్,చాంద్ పాషా, జహంగీర్, సంపత్‌రావు పాల్గొన్నారు.

'పొంగిపొర్లుతున్న డ్రైనేజీ' కథనానికి స్పందించిన అధికారులు

మ్యాన్‌హోల్‌లో పూడికతీత

నమస్తే తెలంగాణ ఎఫెక్ట్

ఉప్పల్, ఏప్రిల్ 5 : హబ్సిగూడ రవీంద్రనగర్‌లో 'పొంగిపొర్లుతున్న డ్రైనేజీ' కథనానికి అధికారులు స్పందించారు. శుక్రవారం పూడికతీత యంత్రాలతో మ్యాన్‌హోల్స్ నుంచి మట్టిని తీయించారు. ఆయా మ్యాన్‌హోల్స్ ద్వారా పొంగిపొర్లుతున్న డ్రైనేజీని నివారించారు. అదేవిధంగా మ్యాన్‌హోల్ ద్వారా చెరువులోకి వెళ్తున్న మురుగునీటి నివారణకు డ్రైనేజీలోని మట్టిని తొలగించారు. దాంతో కొంతమేర సమస్యను పరిష్కరించారు. శాశ్వత పరిష్కారానికి చర్యలు చేపట్టాలని కాలనీవాసులు కోరుతున్నారు. చెరువులోకి మురుగునీరు చేరకుండా చూడాలని వేడుకుంటున్నారు.

యంత్రంతో మ్యాన్‌హోల్‌లో మట్టిని తొలగిస్తున్న సిబ్బంది

ఒత్తిడిని అధిగమించేందుకు ఉద్యోగులకు క్రీడలు

క్రికెట్ పోటీల్లో పాల్గొన్న మేడ్చల్, మల్కాజిగిరి కోర్టు ఉద్యోగులు

చర్లపల్లి, ఏప్రిల్ 5 : క్రీడలు మానసికోల్లాసానికి ఎంతగానో ఉపయోగపడుతాయని, విధి నిర్వహణలో ఒత్తిడిని అధిగమించేందుకు ఉద్యోగులకు క్రీడాపోటీలను నిర్వహిస్తున్నామని మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా న్యాయస్థాన ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు వేణుగోపాల్ అన్నారు. మేడ్చల్, మల్కాజిగిరి న్యాయస్థానం ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఉద్యోగులకు క్రికెట్ క్రీడా పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగుల్లో స్నేహపూర్వక వాతావరణం పెంపొందించేందుకు క్రీడలు ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. మల్కాజిగిరి, మేడ్చల్, కూకట్‌పల్లి కోర్టుల ఉద్యోగుల సంక్షేమానికి కృషి చేస్తున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఎల్.శ్రీకాంత్, గౌరవాధ్యక్షుడు కృష్ణమోహన్, ప్రతినిధులు దుర్గాప్రసాద్, కమలాకర్, రాధకృష్ణ, ఎండీ ఖాజా, ప్రవీణ్‌గౌడ్, అనిత, సునిత, జ్యోతి కుమయితో పాటు పెద్ద సంఖ్యలో కోర్టు ఉద్యోగులు పాల్గొన్నారు.

ఆర్గానిక్ వ్యవసాయంపై దృష్టి సారించాలి

ఆర్గానిక్ బియ్యాన్ని రైతులకు అందజేస్తున్న మూడుచింతలపల్లి మాజీ ఉపసర్పంచ్ వెంకటరమణారెడ్డి

శామీర్‌పేట, ఏప్రిల్ 5 : ఆర్గానిక్ వ్యవసాయంతో ఆరోగ్య వంతమైన జీవితం ఉంటుందని మూడుచింతలపల్లి మాజీ ఉపసర్పంచ్ వెంకటరమణారెడ్డి అన్నారు. తాను పండించిన ఆర్గానిక్ ధాన్యాన్ని శుక్రవారం గ్రామంలోని రైతులకు ఉచితంగా అందజేశారు. ప్రజలు ఆరోగ్యంగా ఉండాలన్న ఉద్దేశంతో ఆర్గానిక్ బియ్యాన్ని అందించినట్లు పేర్కొన్నారు.

కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జామ్ రవి, ఎంపీటీసీ నాగరాజు, మాజీ వార్డు సభ్యులు వేణుగోపాల్‌రావు, యాదగిరి, నర్సింహులు, వెంకటేశ్, నర్సింలు, రమేశ్, మాజీ ఉపసర్పంచ్ మురళిగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రాల ఏర్పాటు అభినందనీయం

ఎల్బీనగర్, ఏప్రిల్ 5: వేసవిలో పాదచారుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని సరూర్‌నగర్ సీఐ సైదిరెడ్డి అన్నారు. శుక్రవారం దిల్‌సుఖ్‌నగర్ మధురానగర్ స్వర్ణకార మార్కెట్ వీధిలో శ్రీ విరాట్ విశ్వకర్మ సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలి వేంద్రాన్ని ప్రారంభించారు. ఎస్ఐ మనోహర్, విరాట్ విశ్వకర్మ సేవా సమితి నాయకులు ఎర్రోజు వేణుగోపాల్‌చారి, రవిచారి, కీర్తిగారి అనంతాచారి, గోవర్ధన్‌చారి, పొద్దూరి నర్సింహచారి, తట్కూనూరి రవి, నారాయణదాస్, ప్రవీణ్, కిట్టు, చెన్నోజు శ్రీనివాస్, సత్యం, శ్రీనివాస్, ప్రభాకర్ పాల్గొన్నారు.

'జన జాతర' సభను విజయవంతం చేయండి..

సమావేశంలో మాట్లాడుతున్న పరమేశ్వర్‌రెడ్డి

ఉప్పల్, ఏప్రిల్ 5 : రాహుల్‌గాంధీ ప్రధాని కావాలంటే కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని ఆ పార్టీ ఉప్పల్ నియోజకవర్గ ఇన్‌చార్జి మందుముల పరమేశ్వర్‌రెడ్డి అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి సారథ్యంలో కార్యకర్తలు, నేతలు కష్టపడి పనిచేయాలని సూచించారు. శుక్రవారం నియోజకవర్గంలోని పలు డివిజన్లలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తుక్కుగూడలో శనివారం నిర్వహించే జనజాతర బహిరంగ సభను విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో పలు డివిజన్ల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్యాస్ ఫిల్లింగ్ డీసీఎంలో మంటలు..

● ఫైర్ సిబ్బంది మంటలు ఆర్పడంతో తప్పిన ముప్పు

హకింపేట స్పోర్ట్స్ స్కూల్ మెయిన్ రోడ్డుపై మంటలంటుకున్న గ్యాస్ ఫిల్లింగ్ డీసీఎం వ్యాన్

మల్కాజిగిరి, ఏప్రిల్ 5: వేగంగా వెళ్తున్న గ్యాస్ సిలిండర్స్ ఫిల్లింగ్ డీసీఎం వ్యాన్‌కు మంటలంటుకున్న సంఘటన అల్వాల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. సికింద్రాబాద్ నుంచి శామీర్‌పేటకు వెళ్తున్న గ్యాస్ సిలిండర్ ఫిల్లింగ్ డీసీఎం వ్యాన్‌కు హకీంపేట స్పోర్ట్స్ స్కూల్ మెయిన్ రోడ్డు వద్ద వాహనం ముందుభాగం నుంచి ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. వెంటనే అప్రమత్తమైన డ్రైవర్ వ్యాన్‌ను పక్కకు నిలిపి ఫైర్ స్టేషన్‌కు సమచారం అందించారు. ఫైర్ సిబ్బంది సకాలంలో చేరుకునిమంటలను ఆర్పివేశారు. డీసీఎం వ్యాన్‌లో ఉన్న గ్యాస్ ఫిల్లింగ్ సిలిండర్లకు మంటలంటుకుంటే పెనుప్రమాదం సంభవించేదని అగ్రిమాపక సిబ్బంది తెలిపారు.

శివాజీ విగ్రహం ధ్వంసం

మేడ్చల్, ఏప్రిల్ 5 : మేడ్చల్ పట్టణంలో శివాజీ విగ్రహాన్ని గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. మేడ్చల్ తాసీల్దార్ కార్యాలయానికి వెళ్లే దారిలో గాంధీ విగ్రహానికి సమీపంలో ఈ ఏడాది ఫిబ్రవరిలో అరెకటిక సంఘం ఆధ్వర్యంలో శివాజీ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. గురువారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు విగ్రహాన్ని ధ్వంసం చేశారు. శుక్రవారం ఉదయం విషయాన్ని గుర్తించిన అరెకటిక సంఘం సభ్యులు, స్థానిక యువకులు నిరసన ర్యాలీ నిర్వహించారు. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని సీఐ సత్యనారాయణకు ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ కౌడె మహేశ్, కటికె కన్నీ, సంతోష్, నాగార్జునరెడ్డి, విజయ్, నరేశ్, తదితరులు పాల్గొన్నారు.

రాగిడి లక్ష్మారెడ్డిని ఆశీర్వదించండి..

పూనంభవన్‌లో జరిగిన మహిళల సమావేశంలో పాల్గొన్న రాగిడి లక్ష్మారెడ్డి సతీమణి రజనీ

రామంతాపూర్, ఏప్రిల్ 5 : ప్రజలకు అనేక సేవలు అందించిన తన భర్త బీఆర్ఎస్ మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన సతీమణి రాగిడి రజనీ మహిళలను కోరారు. శుక్రవారం రామంతాపూర్ నెహ్రూనగర్‌లో ఆమె ప్రచారం చేశారు. అంతకుముందు పూనంభవన్‌లో నిర్వహించిన మహిళా సమావేశంలో మాట్లాడారు. అనంతరం బద్ది పోచమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. మధురా చారిటబుల్ ట్రస్టు ద్వారా ఉప్పల్ నియోజకవర్గంలో రాగిడి లక్ష్మారెడ్డి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారని, నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే వ్యక్తి అని, ఆయన్ను అత్యధిక మెజార్టీతో ఎంపీగా గెలిపించాలని ఓటర్లను కోరారు.

కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గంధం జ్యోత్స్నానాగేశ్వర్‌రావు, రజితారెడ్డి, సంధ్యారాణి, జానకి, లక్ష్మి, స్వప్న, మంజుల, భాగ్యలక్ష్మి, రేణుక, టీ. లక్ష్మి, సబిత తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులు ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేయాలి

● దివ్యాంగుల హక్కుల సాధన సమితి మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు శివకృష్ణ



దివ్యాంగులకు వీల్‌చైర్స్‌ను పంపిణీ చేస్తున్న మెరుగు శివకృష్ణ, గుత్తికొండ కిరణ్, సేవాభారతి ట్రస్టు ఆర్గనైజర్ గౌతమ్

జవహర్‌నగర్, ఏప్రిల్ 5: దివ్యాంగులు ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేయాలని, అందరితో సమానంగా అన్ని రంగాల్లో రాణించాలని దివ్యాంగుల హక్కుల సాధన సమితి మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు మెరుగు శివకృష్ణ అన్నారు. మెరుగు శివకృష్ణ ఆధ్వర్యంలో సేవాభారతి ట్రస్టు సహకారంతో జవహర్‌నగర్ దివ్యాంగులకాలనీకి చెందిన నిరుపేద దివ్యాంగులకు శుక్రవారం వీల్ చైర్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి దివ్యాంగుల హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు గుత్తికొండ కిరణ్ ముఖ్య అతిథిగా హాజరై వీల్‌చైర్స్‌ను అందజేశారు. అనంతరం శివకృష్ణ మాట్లాడుతూ దివ్యాంగులకు ప్రభుత్వం సమాన అవకాశాలు, హక్కులు కల్పించాలన్నారు. దివ్యాంగులకు సేవా భారతి ట్రస్టు అందిస్తున్న సహకారం అభినందనీయమన్నారు. మరిన్ని సేవలందించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ట్రస్టు ఆర్గనైజర్ చెరిపల్లి గౌతమ్, దివ్యాంగులు పాల్గొన్నారు.

బాబూ జగ్జీవన్‌రామ్‌కు ఘన నివాళి

ఏఎస్‌రావు నగర్ డివిజన్ జమ్మిగడ్డ, బీజేఆర్ కాలనీలో బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకల్లో పాల్గొన్న సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూప్ సభ్యులు

అల్వాల్ సర్కిల్ వెంకటాపురంలోని డాక్టర్ జగ్జీవన్‌రామ్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న కార్పొరేటర్లు సబితాకిశోర్, శాంతిశ్రీనివాస్‌రెడ్డి



నేరేడ్‌మెట్ వినాయకనగర్‌లో బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఇఫ్తార్ విందు

మేడ్చల్ మున్సిపాలిటీ 23వ వార్డు కౌన్సిలర్ కౌడె మహేశ్ రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని ముస్లిం సోదరులకు గౌస్‌పాక్ చిల్లా దర్గా వద్ద ఇఫ్తార్ విందు ఇచ్చారు. కార్యక్రమంలో మైనార్టీ నాయకులు మహ్మద్ సాబేర్, షేక్ ఇబ్రహీం, సయ్యద్ అఖిల్, యూనస్, పాషా, రఫీక్, ఆబేద్, ఉమ్మర్, అక్రమ్, బీఆర్ఎస్ నాయకులు నాగేందర్, భాస్కర్ యాదవ్, విజయ్‌కుమార్‌చారి, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

– మేడ్చల్, ఏప్రిల్ 5

తాగునీటి సమస్యలపై టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటు

మేడ్చల్, ఏప్రిల్ 5 : తాగునీటి సమస్య పరిష్కారం కోసం ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నంబర్‌ను మేడ్చల్ మున్సిపాలిటీ వాసులు సద్వినియోగం చేసుకోవాలని మేడ్చల్ మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి శుక్రవారం ప్రకటనలో సూచించారు. మేడ్చల్ పురపాలక సంఘం పరిధిలోని ప్రజలకు వేసవిలో తాగునీటి సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలు చేపట్టి నట్లు పేర్కొన్నారు. నీటి సమస్య తక్షణ పరిష్కారం కోసం మున్సిపల్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఏవైనా సమస్యలు ఉంటే 7396098122, 9848392302 నంబర్లలో సంప్రదించాలని కోరారు. నీటిని పొదుపు చేస్తూ మున్సిపాలిటీ అధికారులు, సిబ్బందికి సహకరించాలని కోరారు.

ఇంటి వద్దకే సీతారాముల తలంబ్రాలు

మల్కాజిగిరి, ఏప్రిల్ 5: భద్రాచల సీతారాముల వారి తలంబ్రాలను భక్తుల ఇంటి వద్దకే అందించేందుకు హకింపేట టీఎస్ ఆర్టీసీ డిపో లాజిస్టిక్స్ ద్వారా ఏర్పాట్లు చేసినట్లు సంబంధిత అధికారులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. భద్రాచలం వెళ్లని భక్తులు రూ.151 చెల్లిస్తే ఇంటి వద్దకే తలంబ్రాలు చేర్చడానికి ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈనెల 17 వరకు డబ్బులు చెల్లించాలని, పూర్తి వివారాలకు 9959226144, 9154298832 నంబర్లలో సంప్రదించాలని ఆయన కోరారు.